

యుద్ధరంగంలో ఓడిపోయి చంపబడితే మనం
తప్పకుండా శాశ్వతమైన కీర్తిని, మోక్షాన్ని పొందుతాము
- రాణి ఝాన్సీలక్ష్మీబాయి

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 84 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (06-03-2022) | పేజీలు : 9

## జిల్లాలో టీసీ వరుణ్ పర్యటన

**2024 ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించాలని నిరంతరం అకాంక్షిస్తూ జనసైనికులను బలపర్చేందుకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ నిరంతనం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా గత వారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి జనసైనికులకు ధైర్యం నింపి పార్టీ విజయానికి తమ వంతు కృషి చేయాలని దిశానిర్ధేశం చేశారు. ప్రాంతాల వారిగా టీసీ వరుణ్ పర్యటన వివరాలను జనస్వరం పత్రిక ద్వారా ప్రజల్లోకి తీసుకువస్తున్నాం**

**హిందూపురంలో..**



అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా హిందూపురంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి నాయకులకు, సైనికులకు

3లో ...

## సీఎం జగన్ క్షమాపణలు చెప్పాలి

### జనసేన పార్టీ పీఏసీ సభ్యులు నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** రాజధాని అమరావతిపై గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పును జనసేన పార్టీ స్వాగతిస్తోంది. ఈ తీర్పు రాష్ట్ర ప్రజల్లో ఒక ధైర్యాన్ని నింపిందని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇప్పటికే పునాదులు వేసి, అభివృద్ధి జరిగిన ప్రాంతాన్ని ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిన సమయంలో హైకోర్టు న్యాయమూర్తులు తీర్పుతో రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత వాతావరణంలో ఉండాల్సిన పరిపాలన మన రాష్ట్రంలో జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంకుశ ధోరణిలో సాగుతోందన్నారు. ప్రతి ఒక్కరికీ ఆయన పాలన తీరు అర్థమవుతోందని తెలిపారు. సీఎం జగన్ రెడ్డి వెంటనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి అమరావతి రైతులకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



**- మూర్ఖపు నిర్ణయంతో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి.**

"ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని ఎందుకు డిమాండ్ చేస్తున్నామంటే.. రాజధానిపై తీసుకున్న మూర్ఖపు నిర్ణయం కారణంగా మన రాష్ట్రానికి రావాల్సిన దాదాపు లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయి. అమరావతిని అభివృద్ధి చేసుకుని ఉంటే అది చూసి ఎంతో మంది పెట్టుబడులు పెట్టడానికి తరలివచ్చేవారు. ఆ పరిస్థితులు లేకుండా చేశారు. ఇతర దేశాల్లో నివసిస్తున్న మన తెలుగు ప్రజలు, యువత మన రాజధాని, మన ఆంధ్రప్రదేశ్, మన అమరావతి అంటూ మనమంతా గర్వించే రీతిలో రాజధాని వస్తుందని ఇక్కడ పెట్టుబడులు పెట్టి భూములు కొనుక్కున్నారు. అమరావతి ప్రాంతంలో ఒక ఇల్లు కట్టుకుందాం.. కార్యాలయం పెట్టుకుని వ్యాపారం చేద్దాం అన్న నమ్మకంతో వీరంతా ముందుకు వచ్చారు. ప్రతి ఒక్కరినీ అవమానపరిచే విధంగా.. ఇక్కడ ఏదో పెద్ద స్కామ్ జరిగిపోయిందనే విధంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ది చెందనీయకుండా కించపరిచే విధంగా ఈ ప్రభుత్వం పరిపాలన కొనసాగించింది" అని అన్నారు.

**- కంచెలు వేసి అడ్డంకులు సృష్టించారు.**

"జగన్ రెడ్డి పరిపాలన రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను కించపరిచే విధంగా, మహిళలను అవమానపరిచే విధంగా సాగింది. ప్రజలు, రైతుల కోసం పవన్ కళ్యాణ్ ఆ ప్రాంతాన్ని సందర్శించడానికి వెళ్లిన సమయంలో కూడా ఎన్నో అడ్డంకులు సృష్టించారు. కంచెలు వేసి లాఠీ ఛార్జ్ లు చేసే పరిస్థితిని తీసుకువచ్చింది. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అండగా నిలబడ్డారు. ఆ ప్రాంతవాసుల్లో ధైర్యం నింపారు. కేంద్ర ప్రభుత్వంతో గానీ,

వివరాలు 2 లో ...

## యువతా మేలుకో ఆంధ్ర యూనివర్సిటీని కాపాడుకో

### విశాఖ జనసేన నాయకులు

**విశాఖపట్నం (జనస్వరం) :** ఆంధ్రా యూనివర్శిటిలో అవక తవకలకు పాల్పడిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పీ.వీ.జి డి ప్రసాద రెడ్డిని తక్షణమే బర్తరఫ్ చేయాలన్న అఖిల పక్షాల పిలుపుకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఇచ్చింది. మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వద్ద నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం గేటులో నుండి అధిక సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు చొచ్చుకుని వెళ్లారు. పోలీసులు వెంబడించిన పట్టువదలక ముట్టడికి పూనుకున్నారు. తదుపరి పోలీసులు వారిని అరెస్టు చేసి ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు పంపించినట్లు తెలిపారు. వారిలో బొడ్డేపల్లీ రఘు, వన్నెంరెడ్డి సతీష్ కుమార్, శివ ప్రసాద్ రెడ్డి, ముగి శ్రీనివాస్, దర్మేంద్ర, తెలుగు అర్జున్, ప్రసాద్, కొండల రావు, కిరణ్ ప్రసాద్, కళ, త్రివేణి, యజ్ఞశ్రీ, దుర్గ, అనురాధ, రాజేశ్వరి, లక్ష్మి, పార్వతి, తెలుగు లక్ష్మి, నాగ లక్ష్మి, లక్ష్మణ్, గణేష్, హరి, నూకరాజు తదితరులు ఉన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ చాలాచోట్ల పోలీసులు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్, ఎంవిపి కాలనీ పోలీస్ స్టేషన్, ఇతర పోలీస్ స్టేషన్ లో అరెస్టులను మేం ఖండిస్తున్నామన్నారు. పీ.వీ .జి డి ప్రసాద రెడ్డి దురాగతాలలో వీటిపై మన గళం అని అన్నారు. విశాఖకు



చీఫ్ మినిస్టర్ లా వ్యవహరిస్తున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య పీ.వీ.జి డి ప్రసాద్ రెడ్డి అవకతవకలపై తక్షణం చర్యలు తీసుకుని గవర్నర్ జోక్యం చేసుకుని భర్త్ రఫ్ చేయాలన్నారు. ప్రసాద్ రెడ్డి వైసీపీ తొత్తుల కాకుండా ఒక వీసీగా

వివరాలు 2 లో ...

## బెజవాడలో కేబుల్ మాఫీయా

### విజయవాడ నగర పార్టీ అధ్యక్షులు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** బెజవాడలో కేబుల్ మాఫీయా చెలరేగుతోందని విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ అన్నారు. ఆదివారం జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో కేబుల్ రంగంలో కొంతమంది మాఫియాగా ఏర్పడి కేబుల్ రంగాన్ని నియంత్రిస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని, మాటవినని కేబుల్ ఆపరేటర్లను మానసికంగానూ వేధిస్తూ కేబుల్ వైర్‌లను కట్ చేస్తున్నారని, వైర్లు కట్ అయితే వాటిని జాయింట్ చేసే అవకాశం లేకుండా చేస్తున్నారని, మళ్లీ బాధితుల మీదే ఎదురు పోలీస్ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని అధికార పార్టీ కార్పొరేటర్ భర్త పెదబాబు ఆవేదనతో అధికార పార్టీ నేతల ఇబ్బందులు భరించలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పెదబాబు విడుదల చేసిన వీడియోనే ఇందుకు సాక్ష్యమని, ఒక కార్పొరేటర్ భర్తకే వేధింపులు ఉంటే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటోనని, ఇష్టానుసారంగా నెట్వర్క్ మార్చుకుంటూ ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని,

వివరాలు 3 లో ...

**అమరావతిలోనే వ్యవస్థాపక దినోత్సవ సభ - 4లో**

**రేపటితో ముగియనున్న క్రీయశీలక సభ్యత్వ గడువు. జనసైనికులందరూ సభ్యత్వానికి నమోదు చేసుకోండి**

## ఎడిటోరియల్

# స్త్రీ శక్తి


మన భారతదేశంలో స్త్రీలు శక్తి స్వరూపిణులుగా భావిస్తారు. దేశాభివృద్ధికి స్త్రీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా నిలబడుతున్నారు. మనదేశంలో ముఖ్యంగా స్త్రీలు సాధిస్తున్న విజయాలు కోకొల్లలు. యువతను సక్రమ మార్గంలో నడిపించాలన్నా, విద్యాబుద్ధులు నేర్పాలన్నా స్త్రీ పాత్ర ప్రధానమైనది. నేటి సమాజంలో ప్రతి రంగంలో స్త్రీలు ఉన్నత పదవులు అధిరోహిస్తున్నారు. చదువుల్లో ఉత్తీర్ణత స్త్రీలదే పై చేయి. విధి నిర్వహణలో ఎంతో ధైర్య సాహసాలు చూపుతున్నారు. అంగన్వాడీ నుంచి అంతరిక్షం వరకూ అన్నిచోట్ల ఎంతో సహనంతో పనిలో నాణ్యత, చాకచక్యం కనబరుస్తున్నారు. దేశవిదేశాల్లో ఉన్నత చదువులు చదివి, అక్కడ ఉద్యోగాలు చేస్తూ, కొందరు వారి చదువును మనదేశానికే ఉపయోగిస్తూ స్వదేశంలో స్థిరపడ్డారు. అన్నింటిలో ముందుకు పోతున్న స్త్రీలు, సమాజంలో పెరిగే చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు. మత్తు పదార్థాలకు, స్వార్థపూరిత వ్యామోహాలకు ఆకర్షితులు అవుతున్నారు. స్వేచ్ఛ కోసం కొందరు జీవనం సాగిస్తుంటే, స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. స్త్రీలు తమ శక్తిని తెలుసుకుని, తమ శక్తితో దేశాన్ని, కుటుంబాన్ని, సంస్థలను ఉత్తమ స్థాయిలో నిలబెట్టవచ్చు. ఆడది అబల కాదు సబల అని నిరూపిస్తూనే వుండాలి.

**ఇంటిలో స్త్రీ పాత్ర :** స్త్రీ ఇంటిలో ఆదిపరాశక్తి లాగా అందరికీ అన్ని విధాలుగా సహాయపడాలి. అందరికీ భాధ్యతలు నేర్పించాలి. క్రమశిక్షణ, సంప్రదాయం, సంస్కారం నేర్పాలి. ఇంటిలో ఉన్న ఆడవాళ్ళు వంటిల్లు మాత్రమే ప్రపంచం కాదు, ఇంటి పనులు చేయటం మాత్రమే బాధ్యత కాదు. ఇంటిలో వాళ్ళకి బాధ్యతగా వుండటం కూడా నేర్పాలి. స్త్రీలు ఇంటిలో వారి ఆరోగ్యం చూసుకోవడం కాదు, తమ ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించాలి.

**"ఇల్లాలే ఇంటికి దీపం.**
**ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు."**

ఖాళీ సమయాల్లో చేతి వృత్తులు, కుట్లులు, నేర్చుకుంటే, ఉపాధి కోసం కాకపోయినా, ఆపద వస్తే అవే ఆధారం అవుతాయి. చదువుకున్న గృహిణులు పుస్తకాలు చదువుతూ వుండాలి. మంచి విషయాలు, జ్ఞానాన్ని ఇచ్చే వీడియోలు చూస్తూ, వాటిల్లోని విషయాలను కుటుంబంతో పంచుకుంటూ, వాళ్ళు చెప్పే విషయాలు తెలుసుకుంటూ, ప్రపంచాన్ని ఇంటిలోనే తెలుసుకునే వాతావరణాన్ని సృష్టించుకోవాలి. ఇంటి ఇల్లాలు, దేశానికి రైతు ఎంతో ముఖ్యమైన పాత్రలు. దేశానికి రైతు రాజు అయితే, ఇంటికి ఇల్లాలే రైతు. ఇంటిలో వుండే గృహిణులు ధాన్యం పడించిన రైతు లాంటివారు. ధాన్యం లేనిదే రోజు గడవదు. ఇంటిలో స్త్రీ బాధ్యతగా వుంటే, ఆ ఇల్లు ధాన్యాగారమే.

**ఉద్యోగం/వ్యాపారం చేసే గృహిణి/స్త్రీ పాత్ర :** ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీలు అపరకాళీలుగా, ధైర్యంతో, సాహసంతో, సహనంతో, ఏ పరిస్థితులైనా ఎదుర్కొనే శక్తిని గుండెల్లో నింపుకుని, సమాజం ముందు దృఢంగా నిలబడాలి. గృహిణులు ధాన్యం పండించే రైతు లాంటివారు. బయట ఉద్యోగం, వ్యాపారం చేసే ఇల్లాలు నిత్యావసరపు వస్తువులు, కూరగాయలు పండించే రైతు వంటివారు. ధాన్యం ఎంత అవసరమో, నిత్యావసర వస్తువులు, కూరగాయలు అంతే అవసరం. ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీల పాత్ర కూడా సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అందరూ ముఖ్యమే. అందరి పాత్ర ముఖ్యమైనవే. అటువంటి బాధ్యత వున్నవారు, ఆత్మస్థైర్యంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యానికి మించిన ఆర్థిక సంపద లేదు. ఆర్థికంగా నిలబడాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. మనోధైర్యానికి ఖచ్చితంగా ధ్యానం, యోగా, వ్యాయామంలో ఒకటైన మీ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఉద్యోగానికి సంబంధించి, వ్యాపారానికి సంబంధించి జ్ఞానాన్ని, మెళుకువలు నేర్చుకోవాలి. ఉద్యోగంలో, వ్యాపారంలో నైపుణ్యత, క్రమశిక్షణతో మెలగాలి. ఎక్కడ వున్నా మర్యాద అందుకునేలాగా స్త్రీలు వ్యవహరించాలి. వృత్తిలో ఎందులోనూ తక్కువ కాదు అన్నట్టు నిరూపించుకోవాలి. విలువలతో కూడిన నడవడిక సంస్థకు, కుటుంబానికి, దేశానికి గౌరవం తెస్తాయి. చదువుకునే అమ్మాయిలు, ఆర్థిక స్వాతంత్రం వచ్చి, కొన్ని దుష్ప్రభావాలకు, వ్యసనాలకు, లోనవుతున్నారు. స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. చదువుకునే అమ్మాయిలు ఇంటిలో అందరితో కలిసి ప్రేమ ఆప్యాయతతో మెలగాలి. క్రమశిక్షణ, సంస్కారాలతో చదివిన చదువు రేపు నలుగురిలో ఉన్నతంగా నిలబెడుతుంది. ఇంటిలో బాధ్యతగా వుండటం, చదువులో చక్కని ప్రతిభ కనబరచడం బంధువులు సన్నిహితులతో కలివిడిగా మెలగడం చేయాలి. ఆర్థిక స్తోమత కలిగిన స్త్రీలు, అమ్మాయిలు తమ బాధ్యతగా కొందరి చదవులకు సహాయం చేస్తే, ఇంకొందరిని ఆర్థికంగా నిలబెట్టినవారు అవుతారు. పెళ్లికాని యువతులు తమ అందాలను హరించే మోసపూరిత అబ్బాయిల వలలో పడకుండా, మిమ్మల్ని మీరు దృఢంగా, పవిత్రంగా వుంచుకోవాలని గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. స్వేచ్ఛ ఇద్దరికీ సమానమే అయినా, దానికి ఫలితం మాత్రం అనుభవించాల్సింది స్త్రీలే కాబట్టి, స్వీయ నియంత్రణ ఎప్పటికీ స్త్రీలకు కావాలి. అదే రక్షణ.



## మార్చి 8 మహిళ దినోత్సవ ప్రత్యేకం

**సామాజిక మాధ్యమంలో స్త్రీ పాత్ర :** నేటి పరుగులు తీస్తున్న ప్రపంచంలో సామాజిక మాధ్యమాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. అందులో చిన్నా, పెద్దా, తేడా లేదు. ఆడ, మగ బేధం లేదు. అందరూ వాడుతున్నారు. భారత దేశంలో స్త్రీలు అంటే పూజనీయులు. కానీ, నేటి మాధ్యమాలలో స్త్రీలను వారు వ్యాఖ్యానించే పదజాలం చూస్తే చాలా బాధకరంగా, అనైతికంగా వుంటున్నాయి. ఒకరు అసభ్య పదజాలం ఉపయోగిస్తే, నివారించటం రావాలి. స్త్రీలకు ఇక్కడ ఖచ్చితంగా సహనం, సభ్యత, సంస్కారం కాస్త ఎక్కువే వుండాలి. మృగాళ్ళను ఎదిరించాలంటే... ఒక విషయాన్ని అభిప్రాయాన్ని ఎవరైనా వ్యక్తపరచవచ్చు, కానీ, దానిని వాడే పదజాలమే మన వ్యక్తిత్వాన్ని చూపిస్తుంది. **"వాగ్భుషణం భూషణం"**

సామాజిక మాధ్యమాల్లో మంచి విషయాలను తెలుసుకోవడం. మంచి విషయాలను పంచడం. మాధ్యమాలను మంచి పద్ధతిలో ఉపయోగించుకోవడం, అందరికీ ఉపయోగపడే సమాచారం పంచడం, మంచి జ్ఞానం పంచుకుంటూ, ఇలాంటి మాధ్యమాలను ఎంతో సక్రమంగా ఉపయోగించవచ్చు. మనం ఎక్కడ వున్నాం అనేది కాదు. ఏం చేస్తున్నామో అదే మనం అని ఖచ్చితంగా తెలుసుకోవాలి. స్త్రీగా పుట్టినందుకు సంతోషించు, ఒకరితో సంస్కారముగా ప్రవర్తిస్తున్నందుకు గర్వించు.

**స్త్రీ అమ్మ పాత్రలో :** అమ్మ కుటుంబంలో అత్యుత్తమ పాత్ర. అందరినీ ఒక బంధంగా కలిపి వుంచుతుంది. పిల్లలు అందరికన్నా ఎక్కువ దగ్గరగా, తనదిగా అనుకునే మనిషి ముందు అమ్మ తరువాతే మిగిలినవారు. అలాంటి బంధాన్ని, చిన్నప్పటి నుంచి అమ్మగా పిల్లలను పెంచే విధానమే, పిల్లలు పెరిగి ఒక వ్యక్తిత్వాన్ని అలవరుచుకుంటారు. పిల్లలు పెంపకంలో అమ్మ పాత్ర స్త్రీ జీవితంలో అత్యుత్తమైనది, అమూల్యమైనది. ఆడపిల్లల పెంపకంలో బయట ప్రపంచాన్ని ఎలా ఎదుర్కోవాలి. ధైర్యంగా, ఆత్మాభిమానంతో, సఖ్యతగా వుండటం నేర్పాలి. మగపిల్లలకు ఇంటిలో, బయట స్త్రీలతో ఎలా ప్రవర్తించాలి, ఎంత మర్యాదగా వ్యవహరించాలి, స్త్రీని వేరే దృష్టితో చూడకూడదనే ఆలోచనలు నింపాలి. ఒక పిల్ల, ఇద్దరు, ముగ్గురు, ఎంతమంది పిల్లలని పెంచినా, వారు వంశాన్ని నిలబడటానికి, మనకుటుంబంతో సఖ్యత వుండటం మాత్రమే కాదు. సమాజంలో పౌరులుగా, సమాజ అభివృద్ధిలో భాగంగా వుండాలనే ఆలోచనలతో పెంచాలి. రేపటి పౌరుల్లాగా పెంచాలి. స్త్రీ అయినా అమ్మ కుటుంబంలో ఒక పవర్ గ్రిడ్ లాగా వుండాలి. అందరిలో ఉత్సాహాన్ని, వెలుగులను పెంచే విధంగా వుండాలి.

**"నువ్వు ఒకరిని పుట్టించ గలవు. ఒకరిని తీర్చిదిద్దగలవు.**
**నీలో శక్తిని ఎందరికైనా, పంచగలవు. అందరికీ నీవే**
**దిక్సూచీ, మార్గదర్శిగా నిలబడగలవు."**

**స్త్రీ సమాజంలో పోషించాల్సిన పాత్ర :** స్త్రీకి స్వతహాగా సహన, కరుణ, దయ, ప్రేమ, మెండుగా వుంటాయి. కానీ, నేటి సమాజంలో కొంతశాతం అసహనం, చంచలత్వం, కుటిలబుద్ధి స్త్రీ మనసులో వ్యాపిస్తున్నాయి. వాటిని నివారించుకోవడానికి, నిర్మూలించుకోవటానికి మనసును అధీనంలో వుంచుకోవటానికి స్త్రీలు అహంకారంతో కాకుండా, ఆలోచించి తీసుకోవాలి. అర్థికంగా బలంగా వున్నప్పుడే ఆలోచనలు పలువిధాలుగా పోతుంది. అలా మనసు పక్కదారి పట్టకుండా, కొందరికి అర్థికంగా ఆదుకోవటం, మంచి విషయాలు, జ్ఞానాన్ని పెంచుకుని, నలుగురికి పంచటం, నలుగురితో మెలగడం, చుట్టూ వున్నవారితో సఖ్యతగా, వారి బాగోగులు చూడటం అలాంటివి చేయాలి.

**చట్టసభల్లో స్త్రీ పాత్ర :** స్త్రీలు చట్టసభల్లో ఎంత ఎక్కువ శాతం వుంటే, అంత ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది. స్త్రీ తన సహజమైన గుణాలు ప్రేమ, వాత్సల్యం, నిస్వార్థం, సహనం, కార్యనిర్వహణ, చిత్తశుద్ధి, క్రమశిక్షణను వదిలిపెట్టకుండా వుండాలి. స్త్రీల వల్ల రాజ్యాలు కూలిపోయాయి. స్త్రీలు రాజ్యాలు ఏలారు. స్త్రీలకు వున్న గొప్ప శక్తి, వారు అనుకున్నది జరిగేలాగా చేస్తారు. అటువంటి గొప్ప శక్తివంతులు దేశాభివృద్ధి జరగాలని పదవి కాంక్ష లేకుండా, సేవాభావంతో, బాధ్యతలను నిర్వర్తిస్తే, దేశం బాగుపడటం ఖాయం. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారు. స్త్రీ శక్తి, ఒక మహోన్నతమైన శక్తి. సమాజాన్ని, యువతను మేలుకొలిపే శక్తి స్త్రీలో వుంది.

**స్త్రీగా నీ పాత్ర విలువ తెలుసుకో :** స్త్రీ గా తక్కువని ఎవరు అన్నా, ఒప్పుకోకు. నిన్ను నువ్వు తక్కువ అనుకోకు. ఒకరికి నువ్వు బానిస కాదు. ఒకరిని బానిసగా చూడకు. అమ్మతనాన్ని నింపుకుని, ఆదర్శంగా అందరి ముందూ నిలబడాలి. ఒకటి గుర్తుపెట్టుకో పరిస్థితులు నిన్ను కట్టి పడెయ్యవు, నువ్వే పరిస్థితులకు కట్టుబడిపోతున్నావు. కలలు కనే స్వేచ్ఛ నీకు వుంది. వాటిని తీర్చుకోవాల్సిన బాధ్యత నీదే. కష్టాన్ని ఇష్టంగా చేసుకోవాలి. కలలను సాకారం చేసుకోవాలి. స్త్రీ శక్తి అనంత విశ్వంలో నిండిపోయిన శక్తితో సమానం.

**నారీ శిరోమణులరా ! మేలుకోండి.!**

మీలోని అనంతశక్తిని దేశాభివృద్ధికి ధారపోయ్యండి. మీ ఆదర్శాలను, ఆశయాలను, నెరవేర్చుకోండి. దశ దిశల స్త్రీ శక్తిని వ్యాప్తి చేయండి.

**మీ ఆయుధం, మీ శక్తి... స్వస్తి.!**

#Written BY
రాధికా బడేటి
ట్విట్టర్ ఐడి : @BTelugammayi

## సీఎం జగన్ క్షమాపణలు చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ నాయకులతో గాని జరిగిన మా ప్రతి చర్చలోనూ అమరావతి మొదటి అంశంగా ఉండేది. మంచి మనసుతో మన రాష్ట్రానికి రాజధాని కావాలని, విభజన తర్వాత ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో కుటుంబ సభ్యులను సైతం కాదని ఆ రోజున అమరావతి ప్రాంత రైతులు రాష్ట్ర ప్రజల కోసం దాతలుగా నిలబడ్డారు. అలాంటి వారిని జగన్ రెడ్డి పిలిపించి కనీసం చర్చలు కూడా జరపలేదు. ఎప్పటికైనా ధర్మం గెలుస్తుంది. న్యాయం నిలబడుతుందన్న నమ్మకంతో 807 రోజుల నుంచి రైతులు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలో చాలా కష్టాలుపడ్డారు.

వారికి ధైర్యం నింపేందుకు ఎంతోమంది ముందుకు వచ్చారు. అంతిమంగా న్యాయాన్ని, ధర్మాన్ని నమ్ముకున్న వారు విజయం సాధిస్తారు. దానికి కట్టుబడి ఈ రాష్ట్ర ప్రజలు ముందుకు వెళ్లాలి. మన రాష్ట్రాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలి. భవిష్యత్తులో ఈ ప్రభుత్వాన్ని ఈ ప్రాంతం నుంచి వెనక్కి పంపేందుకు అంతా సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.

## యువత మేలుకో
## ఆంధ్రా యూనివర్సిటీని కాపాడుకో

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహారించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఛలో ఆంధ్ర యూనివర్సిటీ కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం నిరంకుశంగా జనసేనపార్టీ నాయకులు, వీర మహిళలు కార్యకర్తలను ముందస్తుగా పోలీసులతో హౌస్ అరెస్ట్ చేయించడం పిరికిపందల చర్య అని అన్నారు. మేం ప్రజాస్వామ్యబద్ధంగా, మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలతో పోరాడుతున్న జనసైనికులపై అమానుషంగా ప్రవర్తించిన ప్రభుత్వ తీరు హేయమైన చర్యను మేము ఖండిస్తున్నామన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ వి.సి ప్రసాద్ రెడ్డి పాలనాపరమైన చర్యలు తీసుకుని రీకాల్ చేసే వరకు మా పోరాటం ఆగదన్నారు.

ఈ పోరాటంలో అరెస్టు అయిన జనసేన సైనికులకు, వీర మహిళలకు పోలీస్ స్టేషన్స్ వద్దకు వచ్చి మద్దతుగా నిలిచిన శ్రీకాకుళం జిల్లా, విజయనగరం జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇంటింటికి జనసేన మాటలు
### అరకు జనసేన నాయకులు



**అరకు, (జనస్వరం) :** అరకు మండలం గన్నెల పంచాయతీ పరిధిలో గజర గ్రామంలో జనసేన పార్టీ నాయకులు సాయి బాబా, దురియా. అల్లంగి, రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆయ గ్రామాలలో పర్యటించి గ్రామస్తులతో సమావేశమై సమస్యల పట్ల చర్చించారు. ముఖ్యంగా ఆయా గ్రామంలో రోడ్డు సమస్య ఉన్నట్లు జనసేన దృష్టికి తీసుకొచ్చారు. దీనికై స్పందించిన జనసేన పార్టీ నాయకులు సాయిబాబా రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తక్ష ణమే గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తదనంతరం ఇంటింటికి జనసేన మాటలు, జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మదన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో టీసీ వరుణ్ పర్యటన

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రతి ఒక్కరు జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మార్చి 14వ తేదీ ఆవిర్భావ సభకు అనంతపురం జిల్లా నుండి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్‌కి శాలువాలతో, బొకేలతో నాయకులు, జనసైనికులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, హిందూపూర్ నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మడకశిరలో..**



అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్ పర్యటించారు. మడకశిర పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, జనసేన నాయకులు పూలమాలలు వేసి అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి వైఎస్సార్ సర్కిల్ మీదుగా పెనుగొండ రోడ్డు జిమ్ సెంటర్ వద్ద బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు టి.సి. వరుణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఇప్పటికీ హంద్రీనీవా కాలువ పూర్తికాక రొల్ల, అగిలి, చెరువులకు నీరు చేరలేదని నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు చేయాలని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ ప్రాంతం నుండి మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అయినప్పటికీ నియోజక అభివృద్ధి మాత్రం శూన్యమని తెలిపారు. అనంతపురం జిల్లాలోనే అత్యధికంగా వెనుకబడిన ప్రాంతం మడకశిర అని తెలియజేసారు. అంతే కాకుండా జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో జనసేన పార్టీ నాయకులను అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బెదిరిస్తే భయపడేది లేదని రోడ్డులోకి వచ్చి గట్టిగా సమాధానం ఇసామని వైసీపీని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు కిరణ్ కుమార్, సిద్దు, సంయుక్త కార్యదర్శి ఆనంద్ కృష్ణ, మడకశిర నియోజకవర్గ మండల అధ్యక్షులు టీపి శివాజీ. రొల్ల మండల రంగస్వామి, అగిలి మండలం భాను ప్రకాష్, గుడిబండ మండలం మంజునాథ్, మండల కమిటీ సభ్యులు నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

**పుటపర్తిలో..**



అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్ జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని జానకి రామయ్య కళ్యాణ మండపంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి నాయకులకు, సైనికులకు ప్రతి ఒక్కరు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అలాగే మార్చి 14వ తేదీ ఆవిర్భావ సభకు అనంతపురం జిల్లా నుండి నాయకులు జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

**కదిరిలో..**



అనంతపురం జిల్లా కదిరి పట్టణంలోని ఎస్‌వీకే కళ్యాణ మండపంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంచార్జ్ భైరవ ప్రసాద్ అధ్యక్షతన దాదాపు 30 మంది మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరిని జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌పై ఉన్న అభిమానంతో పవన్ కళ్యాణ్ పెట్టిన సిద్ధాంతాలు, ఆయన చేస్తున్న పోరాటాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పవన్ రావాలి.. పాలన మారాలి.. అన్న సిద్ధాంతంతో పని చేస్తామని వారు పేర్కొన్నారు. నిన్నటి దినం జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, ఇంచార్జ్ వారు మాట్లాడుతూ పార్టీ క్రియాశీలక సభ్యత్వం మండల కమిటీల బలోపేతం చేయడం పైన వారు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శి కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి అనురాధ, వీరమహిళ లక్ష్మి, మండల కన్వీనర్లు చలపతి, మహేష్, రమణ, చౌదరి, రవీంద్ర నాయక్, లక్ష్మణ్, శ్రీనివాసులు, చక్క రమణ, అంజిబాబు, గణేష్, నాగేంద్ర, రెడ్డి, వంశీ, భాస్కర్, రవి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెజవాడ కేబుల్ మాఫియా

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రతిసారి సెటప్ బాక్స్‌లు మార్చాలని ఒత్తిడి చేస్తూ వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. మంత్రి వెల్లంపల్లి శ్రీను అండదండలతో కేబుల్ ఆపరేటర్ వేధిస్తున్నారన్నారు.

మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అండతోనే కేబుల్ మాఫియా రెచ్చిపోతుందని, స్థానిక నాయకులు అండదండలతోనే ఈ వేధింపులు ఉన్నాయని కార్పొరేటర్ భర్త చెప్పారని, అంటే ఈ కేబుల్ మాఫీ వెనక వెల్లంపల్లి శ్రీను ఉన్నారని అర్థమవుతుందన్నారు.

కేబుల్ మాఫియా ద్వారా పెద్ద ఎత్తున ముడుపులు అందాయని ప్రచారం జరుగుతోందన్నారు.

తన సొంత నియోజకవర్గంలో జరుగుతున్న ఈ ఘటన పై మంత్రి స్పందించాలని, రెండు దశాబ్దాలుగా కేబుల్ రంగంపై ఆధారపడి ఎంతోమంది జీవిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేని ఇబ్బందులు కొత్తగా ఇప్పుడు ఎందుకు కల్పిస్తున్నారని, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ వారు పోల్ టాక్స్‌లు ఎవరెవరు కడుతున్నారో అధికారులు దృష్టి సారించాలన్నారు.

నష్టాల్లో ఉన్న కార్పొరేషన్ కు ఆదాయాన్నిచ్చే మార్గాల్లో కేబుల్ కూడా ఒకటి అని, పార్టీలతో సంబంధం లేకుండా అన్ని కేబుల్ సంస్థల నుంచి పన్నులు వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విధంగా చేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పన్ను చెల్లించని ఆపరేటర్ల కేబుల్ వైర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. పెదబాబుకు జనసేన పార్టీ అండగా ఉంటుందని మీరు ఎటువంటి పోరాటం చేసిన దానికి ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు ఇస్తామని, బెదిరింపులపై పోలీసులు శాఖ వారు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రోజా అనవసరమైన ఆరోపణలు మానుకోవాలి

### తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతిలో ప్రెస్ క్లబ్‌లో ఇంఛార్జ్ కిరణ్ రాయల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమ్లా నాయక్ చిత్రాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేసింది. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సినిమా విజయవంతంగా ముందుకు వెళుతోందన్నారు. రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం వాటిపై దృష్టి సారించాలే తప్పా సినిమాలు మీద కాదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మార్వో స్థాయి అధికారులను టికెట్లు పరిశీలించాడనికి పంపించడమేంటి..? అని మండిపడ్డారు. సినిమా హాల్ వద్ద రెవిన్యూ అధికారులను చూస్తుంటే జాలి వేస్తోందన్నారు. పాపం అధికారులకు ఆదివారం కూడా సెలవు లేదు. థియేటర్ల వద్ద టికెట్లు చించుకుంటూ కూర్చున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రపై టీడీపీ, కాంగ్రెస్, ఇతర పార్టీలు పవన్ కళ్యాణ్ చిత్రానికి మద్దతు పలకడం సంతోషకరమన్నారు. రాష్ట్ర మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఒక షో టికెట్లు మొత్తం కొని తన అనుచరులతో అమ్మించారని ఆరోపించారు.

మంత్రి వర్గంలో చోటు కోసం రోజా అనవసర ఆరోపణలు చేయడంపై కిరణ్ మండిపడ్డారు. రోజా నోరు పారేసుకోవడం వల్లే ఇప్పటివరకు ఉన్నత పదవులు పోయాయని ఎద్దేవా చేశారు. రోజా మాట్లాడే ముందు ఆమె కూడా ఒక నటి అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. అలాగే సినిమా సక్సెస్ అవడంతో పేర్ని నాని ముఖం మాడిపోయిన మసాలా దోసెలా తయారైందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజేష్ యాదవ్, బాబ్జీ, హేమకుమార్, కీర్తన, సుమన్ బాబు, మునిస్వామి, శేష, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

# మహిళా దినోత్సవం

సమానత్వం కోసం, సమానమైన పనికి సమాన వేతనం కోసం, పని చేసే స్థలాలలో భద్రత కోసం, నిర్దిష్టమైన సమయపాలన కోసం, ఓటు హక్కు కోసం పిడికిలి బిగించి ఉద్యమంగా పోరాడిన మహిళా శక్తికి చరిత్రలో చెరగని ముద్ర వేసిన రోజు మార్చి 8. ఆంక్షల కంచెల అడ్డు తొలగించుకొని, ఆత్మ విశ్వాసం నింపుకొని, ఆకాంక్షల అంచులు చేరుకోవాలని శ్రమకు తగిన వేతనం, లింగ వివక్షత లేకుండా సమాన హక్కులు, పని చేసే చోట హింసకు తావు లేకుండా రక్షణ కల్పించాలని ముక్తకంఠంతో విప్లవానికి శ్రీకారం చుట్టి ప్రదర్శన నిర్వహించిన వందేళ్ల నాటి విప్లవం కాస్తా నేడు సంబరాలు చేసుకొనే దినోత్సవాలుగా మారిపోయాయి. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిన నాటి నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో చూపిన ప్రతిభ ఆధారంగా వారిని గౌరవిస్తుంది. ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యం, వారి హక్కుల గురించి అవగాహన కల్పించటంలో దిక్సూచిగా ఉంటుంది. నిన్నటి గతం నుండి నేటి పాఠాన్ని నేర్చుకోవటం సాధించిన విజయాల స్ఫూర్తితో అవరోధాలను దాటుకుంటూ, ఆటంకాలను ఎదుర్కొంటూ, అసహాయతలను అవలీలగా అధిగమిస్తూ తమ ఉనికి కోసం, మనుగడ కోసం, హక్కుల కోసం, ఆశయాల కోసం దిక్కులన్నీ ఒక్కటి చేసైనా నిగ్గదీసి నిలదీసే ఉక్కు మహిళలై, అవకాశాలను అందుకునేందుకు తమ అసాధారణ శక్తి సామర్థ్యాలతో, అసమాన నైపుణ్యాలతో ఏ రంగంలో అయినా తమ కీర్తి కిరీటాన్ని ఎగురవేస్తున్నారు. ఓ వైపు నేల నుండి నింగికి చేరి విజయ కేతనాలను ఎగురవేస్తూన్నా పని చేసే చోట వివక్షత, వేధింపులకు, అవమానాలకు గురవుతున్నారు. అత్యాచారాలు, అక్రమ రవాణా, హత్యలు పరిష్కారమే దొరకని సాధారణ సమస్యలుగా మారిపోయాయి. చట్ట సభల్లో మహిళల భాగస్వామ్యం 33% రిజర్వేషన్ మాటలకే పరిమితమైంది.

జీవితంలో తల్లిగా, చెల్లిగా, కూతురిగా, స్నేహితురాలిగా ఒక తరానికి ఇంకో తరానికి వారధిగా, సంస్కృతి సంప్రదాయాల సారధిగా మార్గదర్శనం చేసే ప్రతి మహిళ విజేతనే. ఎన్నో సమస్యల సుడి గుండాలను దాటుకుంటూ విజయ తీరాలను చేరే ప్రతి వనిత ఛాంపియనే. ఆకాశమే తమ హద్దుగా అన్నింటా ఆడపడుచులు ఎదగాలి. తమ కలలను సాకారం చేసుకోవాలి.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

– టీం నారీ స్వరం



## స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

### ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చిన గుంతకల్లు జనసేన నాయకులు



**గుంతకల్లు, (జనస్వరం) :** దోనిముక్కల గ్రామంలో అన్ని వసతులతో కూడిన వైకుంఠధామం (స్మశాన వాటిక) ఏర్పాటు చేయాలని కోరుతూ తహశీల్దార్‌కి అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, గుంతకల్ మండల జనసేన అధ్యక్షుడు కురువ పురుషోత్తం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఎమ్మార్వోతో మాట్లాడుతూ గుంతకల్లు మండలం దోని ముక్కల గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఈ గ్రామానికి ఉన్నటువంటి వైకుంఠధామం (స్మశాన వాటిక) స్థలము జాతీయ రహదారి నిర్మాణంలోకి కొంత భాగం వెళ్ళినది. దీనివలన స్మశాన వాటిక చిన్నదవడంతో స్థానిక గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొంత భాగం ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక కేటాయించి దానికి చుట్టూ కాంపౌండ్ వాల్, బోరు, వాటర్ ట్యాంకు, రోడ్డును ఏర్పాటు చేసి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ గుంతకల్లు మండల శాఖ తరపున విజ్ఞప్తి చేశారు. జనసైనికులు, జనసేన నాయకులు 13 వార్డ్ ఇంచార్జ్ బండి శేఖర్, దోనిముక్కల రాజశేఖర్, కసాపురం సుబ్బయ్య, ఎస్ కృష్ణ, పాండు కుమార్, అల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్ధిక సాయం అందజేత



**రావులపాలెం, (జనస్వరం) :** రావులపాలెంలో భీమ్లా నాయక్ సినిమా మొదటి షో కలెక్షన్ నుంచి రూ.50,000 తీసి క్యాన్సర్‌తో బాధపడుతున్న రావులపాలెం ఆదిలక్ష్మి నగర్‌కు చెందిన కుడుపుడి మహిమరాజు అనే అబ్బాయికి రావులపాలెం పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు కలసి అంబటి కిషోర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు నంబురవికుమార్, అంబటి మణికంఠ, గంధం వెంకటేష్, శరత్ పవన్, నంబునాగవరప్రసాద్, పోతిరెడ్డి అయ్యప్ప, రాజేష్, సన్నీ, గౌతమ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశం

**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** శెట్టూరు మండలంలో జనసేన పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం గురించి జనసైనికులకు వివరించి రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్ పాలసీని ప్రతి జన సైనికుడు ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. మార్చి 14వ తేదీ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మన అధినేత పవన్ కళ్యాణ్ పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించబోతున్నారు. ఈ ఆవిర్భావ సమావేశానికి జనసైనికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. జనసేన సిద్ధాంతాలు నచ్చిన పలువురు యువతను కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, శెట్టూరు మండల కన్వీనర్ లేపాక్షి ఈరన్న, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ షేక్ మొహిద్దీన్, రామలింగ, ఎర్రిస్వామి, వెంకటేష్, నరసింహ, తిప్పేస్వామి, వీరేష్, కాంత రాజ్ మొదలైన జన సైనికులు పాల్గొన్నారు.



# అమరావతిలోనే వ్యవస్థాపక దినోత్సవ సభ

- మంగళగిరి సమీపంలోని ఇప్పటం గ్రామంలో సభ
- 25 ఎకరాల్లో చకచకా ఏర్పాట్లు
- రాజకీయ ఒత్తిళ్ళతో నాలుగు స్థలాలు మార్పు
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సహకరించాలి
- రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా సమస్యలే
- పాలన దక్షత లేని సీఎంగా జగన్ రెడ్డి మిగిలి పోయారు
- భవిష్యత్ కార్యాచరణను వెల్లడించనున్న పవన్ కళ్యాణ్
- మంగళగిరి మీడియా సమావేశంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** జనసేన పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని ఇప్పటం గ్రామంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. విజయవాడ - చెన్నై 16వ నంబరు జాతీయ రహదారికి కూతవేటు దూరంలో సభా స్థలిని ఎంపిక చేసినట్లు వివరించారు. కోవిడ్ నిబంధనలు దృష్టిలో పెట్టుకొని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రెండేళ్లుగా చిన్న స్థాయిలో నిర్వహించారని, ఈ ఏడాది మాత్రం మార్చి 14న బ్రహ్మాండమైన బహిరంగ సభ జరపడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు. ఈ సభా వేదికపై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించడంతోపాటు, పార్టీ భావజాలానికి కట్టుబడి క్షేత్రస్థాయిలో అంకిత భావంతో పనిచేస్తున్న నాయకులు, జనసైనికులు, వీరమహిళలకు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. శనివారం సాయంత్రం మంగళగిరిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... "ఈ నెల 14న ఆవిర్భావ దినోత్సవ సభ ఘనంగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామంలో సభ నిర్వహణకు ఏర్పాట్లు చక చక జరుగుతున్నాయి. సుమారు 7 ఎకరాల ప్రాంగణంలో సభా వేదిక ఉండబోతోంది. వాహనాల పార్కింగ్ కోసం మరో 18 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. సభను విజయవంతం చేయడానికి కృష్ణా, గుంటూరుకు చెందిన నాయకులు మంచి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. దూర ప్రాంతాల నుంచి సభకు విచ్చేసే ఏ జనసైనికుడు, ఏ వీరమహిళ ఇబ్బందులుకు గురి కాకుండా మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. మూడు మార్గాల ద్వారా సభా స్థలికి చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**బనగానపల్లె, (జనస్వరం) :** పట్టణంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు. స్వాతంత్ర సమర యోధుడు హాజర్ చంద్రశేఖర్ సామాన్య కుటుంబంలో పుట్టి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు జడ్జిగా కేంద్ర మంత్రిగా గవర్నర్‌గా పనిచేసిన పుంజాల శివ శంకర్ వర్ధంతి సందర్భంగా ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు జనసేన పార్టీ నాయకులు భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 1906 జూలై 23న మధ్యప్రదేశ్‌లోని బావరా గ్రామంలో జగరాణిదేవి, సీతారాం తివారీల అనే బ్రాహ్మణ దంపతులకు చంద్రశేఖర్ తివారీ జన్మించాడని, ఆయనే చంద్రశేఖర్ అజాద్‌గా మారి 24 ఏళ్ల ప్రాయంలో స్వాతంత్ర్య సమర యజ్ఞంలో ఆహుతయ్యే వరకూ అనితర సాధ్యమైన ధైర్య సాహసాలతో పోరాటం సాగించి చిరస్మరణీయుడైన ఆజాద్‌గా 15 ఏళ్లు కూడా నిండని అతి పిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం సర్వ సమర్పణకు సంసిద్ధమైన వ్యక్తి చంద్రశేఖర్ అజాద్



అని అన్నారు. అలాగే సామాన్య నిరుపేద కుటుంబంలో పుట్టి ఆర్థిక ఇబ్బందులతో పంజాబ్ వెళ్లి అక్కడ పని చేసుకుంటూ చదువు పూర్తి చేసి రెండు తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు జడ్జిగా సిక్కిం కేరళ రాష్ట్రాలకు గవర్నర్‌గా సుప్రీంకోర్టు న్యాయవాదిగా మాజీ కేంద్ర మంత్రిగా ఎన్నో విశిష్ట సేవలు అందించారని అలాంటి వారిని స్మరించుకుంటూ ప్రదర్శన వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాశీం, అజిత్ రెడ్డి, అల్లా బక్ష్, కార్యకర్తలు జనార్ధన్, విక్రమ్, సుధాకర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడి మండలంలో "గ్రామ గ్రామాన - జనసేన"



**తాళ్లపూడి, (జనస్వరం) :** మండలంలోని తిరుగుడు మెట్ట గ్రామంలో జనసేన వార్డ్ మెంబెర్ పోతుల దుర్గాప్రసాద్ ఇంటి వద్ద తాళ్లపూడి మండలం జనసేన మండల అధ్యక్షులు గంటా శివ రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి జనసేన అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామానికి జనసేనపార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అలాగే క్రియాశీలక సభ్యత్వం గురించి మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించిన 5 లక్షల రూపాయల జీవిత భీమా సౌకర్యం, రూ.50,000ల ప్రమాద భీమా సౌకర్యం కల్పించారు. ఏది అయినా ప్రమాదంలో మరణించినట్లైతే రూ.5లక్షలు పార్టీ తరపున ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి జనసేన కార్యకర్త సభ్యత్వంలో భాగస్వాములై సభ్యత్వం (లేదా) రెన్యువల్ చేసుకుని మిగిలిన కార్యకర్తలకు సభ్యత్వం లేదా రెన్యువల్ జనసేన పార్టీకి సంబంధించిన కార్యకర్తలు ఇతర పట్టణాల్లో ఉన్నవారు కూడా సభ్యత్వ నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీర్ల సూర్య చంద్ర, పిండ్రా గోవింద్, చిన్నరావు, శ్యామ్, నరాలశెట్టి పోసి, గ్రామ పెద్దలు, పెద్దేవం, తాళ్లపూడి, వేగేశ్వరేపురం, మాలకాపల్లి జనసైనికులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశం

**తంబళ్లపల్లి, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ తంబళ్లపల్లె నియోజకవర్గ మండల కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తంబళ్లపల్లి జిల్లా కమిటి నాయకులు బండి వెంకటేశ్వరలు, గజ్జల రెడప్ప ఆధ్వర్యంలో జరిగిన మండల కమిటీ సభ్యుల సమీక్షా సమావేశంలో జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి మండల అధ్యక్షులకు, మండల కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేస్తూ కమిటీ సభ్యులు కలిసి ఓటర్‌కి, లీడర్‌కి మధ్య అనుసంధానంగా పని చేస్తూ మండల, గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా విధి విధానాలను అనుసరిస్తూ నియోజక`వర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలను పార్టీలోకి ఆహ్వానించాలని సూచించారు. అదేవిధంగా మిషన్ 3000 అనే బృహ త్తర కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, యువతి యువకులు పార్టీలో కీలక పాత్ర పోషించే విధంగా నాయ కులు పార్టీ అధ్యక్షుల గొప్ప వ్యక్తిత్వాన్ని, ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర కార్యక్రమాలు నిర్వాహక కమిటీ కో ఆర్డినేటర్ పగడాల మురళి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు అనిత దారం, తులసి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు దేవర మనోహర, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# పార్టీలోకి భారీగా చేరికలు

**నెల్లూరు, (జనస్వరం) :** స్థానిక వెంగళ్ రావు నగర్ 33వ డివిజన్ నుంచి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆధ్వర్యంలో రాజు, శంకర్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు జనసేన పార్టీలోకి కుటుంబ సమేతంగా చేరారు. వారందరికి మనుక్రాంత్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత మంది యువకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువకులు జనసేన పార్టీలో చేరడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. అలాగే రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయల వైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. పార్టీలోకి చేరిన వారికి జనసేనపార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్, గునుకుల కిషోర్, సుధీర్, ప్రశాంత్ గౌడ్, షాకీర్, బాలాజీ, హేమచంద్ర పాల్గొన్నారు.

# జనసైనికులకు ఉచితంగా "భీమ్లా నాయక్" షో

**కొత్తపేట (జనస్వరం) :** నియోజకవర్గంలోని, కొత్తపేట టౌన్‌లో సత్య చంద్ర థియేటర్ ప్రాంగణంలో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ చిత్రానికి కేక్ కట్ చేసి విజయోత్సవం భారీగా నిర్వహించినారు. బండారు శ్రీనివాస్ జనసైనికులు, కార్యకర్తల కోసం ఉచితంగా తన సొంత ఖర్చులతో సత్య చంద్ర థియేటర్‌లో సినిమా చూపించారు. ఈ కార్యక్రమం ఫ్రీ షో కు భారీ స్థాయిలో తరలివచ్చిన జనసైనికులు, కార్యకర్తలు తోపాటు, ప్రేక్షకుల మధ్య జనసేనాని వర్ధిల్లాలి! అంటూ విజయోత్సవం ఆనందంతో జరుపుకున్నారు. జనసేనానికి శుభాకాంక్షలు అందజేశారు. నరసాపురం మత్స్యకార అభ్యున్నతి సభలో జనసేనాని మాట్లాడుతూ, "నన్ను ప్రజా సమస్యల



మీద పోరాటం చేయకుండా, కుట్రతో నా కష్టార్జితాన్ని ఆర్థిక మూలాలను దెబ్బ కొట్టడానికి, నా సినిమాను ఎవడన్నా అడ్డుకుంటే నేనే ఫ్రీ షో ఉచితంగా సినిమా వేసి చూపిస్తానని, చెప్పిన మాటను ఈ రోజు కొత్తపేట నియోజకవర్గం ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ఆచరించి, నిరూపించి చూపారు" అని అన్నారు. ఈ షోకు సుమారు 3,000 మంది వరకు భారీ ఎత్తున జనసైనికులతో పాటు అన్ని వర్గాల వారు తరలివచ్చారు. అనంతరం భారీగా కేకులు కట్ చేసి ఫ్లెక్స్‌కు పాలాభిషేకం, పూలతో అభిషేకం చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల డేవిడ్ రాజ్, జిల్లా కార్యదర్శులు బొక్క ఆదినారాయణ, దొంగ సుబ్బారావు, ఆలమూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు సూరపు రెడ్డి సత్య, ఆలమూరు జనసేన అధ్యక్షులు కట్టా రాజు, నాగిరెడ్డి మహేష్, కంఠం చెట్టి చంటి, చోడపునీడి ఉమా, మోకా శివ (7 ఆఫ్), కొత్తపేట మండల సీనియర్ జనసైనికులు తులా రాజు, ఐడియా మూర్తి, సలాది రమేష్, పప్పుల బాబ్జి, ఎలిశెట్టి శివ, గనిపూడి చిన్ని, అడపా ఆనంద్, ఆలమూరు మండల ప్రముఖ నాయకులు సలాది జయప్రకాష్ నారాయణ, బైరిశెట్టి రాంబాబు, కొత్తపేట టౌన్ జనసేన ప్రెస్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి చంద్రశేఖర్, జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు, నాయకులు, పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా సాధనకై నిరాహార దీక్ష



**మార్కాపురం (జనస్వరం) :** మార్కాపురం జిల్లా సాధనకై తర్లుపాడు మండలం కేంద్రంలో జనసేన పార్టీ నిరాహార దీక్షను ప్రారంభించారు. జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్, మార్కాపురం జిల్లా సాధన సమితి జేఏసీ వైస్ చైర్మన్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో తర్లుపాడు జనసేన మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన ఉపాధ్యక్షులు సూరే సువర్ణ, వీర మహిళలు జనసైనికులు అందరూ పశ్చిమ ప్రకాశం జిల్లా చేయాలని ఒక్క రోజు నిరాహార దీక్ష చేశారు. ముగింపు కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్వీ సురేష్ బాబు వారికి నిమ్మకాయ నీళ్లు ఇచ్చి దీక్షను విరమింపజేశారు. అనంతరం ఎమ్మార్వోకి అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాం
### మాకినీడి శేషుకుమారి

**పిఠాపురం (జనస్వరం) :** యు కొత్తపల్లి మండలం రామన్నపాలెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక జనసైనికుడు గెడ్డం రాజు. బైక్ యాక్సిడెంట్ లో మరణించినట్లు తెలిపారు. ఆ కుటుంబాన్ని పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ మాకినీడి శేషుకుమారి పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మేమందరం కూడా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యు కొత్తపల్లి మండల అధ్యక్షులు పట్టా శివ, గడ్డం నాని, గోపిశెట్టి నాగేశ్వరరావు, పివిఎస్ఎన్ మూర్తి, రమేష్, కోదండ, వెంకటరమణ, గడ్డం కృష్ణ, ఎన్. వీరబాబు, బుజ్జి, జి.శ్రీనివాసరావు, జి.సత్యనారాయణ, వీరబాబు, విజయ్, సురేష్, గడ్డం వీరబాబు, రాజు, రాజ్ కుమార్, సత్తిబాబు, పెద్దకాపు, రాజేష్, రామన్నపాలెం జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో సమస్యలు పరిష్కరించండి

**అనంతపురం సిటీ, (జనస్వరం) :** నగరంలో రోడ్ల విస్తరణ జరుగుతున్న సమయంలో గతవారం నుంచి మున్సిపాలిటీ పరిధిలోని మంచినీటి పైపులు పూర్తిగా దెబ్బ తినడం వలన తాగునీటికి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంలో నగరంలోని మునిసిపాలిటీ అధికారులు చొరవ చూపి వీలైనంత త్వరగా ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా మరమ్మతులు చేసి నగర ప్రజలకు తాగునీటి సమస్య నుంచి విముక్తి చేయవలసిన బాధ్యత మునిసిపాలిటీ వ్యవస్థలోని అధికారులకు, నగర మేయర్‌కు బాధ్యత ఉన్నది. మేము జనసేన పార్టీ తరపున ఈ సమస్యను త్వరగా పరిష్కరించి ప్రజలను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ఎక్కడైనా తప్పని పరిస్థితుల్లో సమస్య వచ్చిన వెంటనే ఆ ఏరియా పరిధిలోని ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వెంటనే మునిసిపాలిటీ వ్యవస్థ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయవలసిందిగా జనసేనపార్టీ తరపున తెలియజేశారు. అంతేకాకుండా నగరంలో రోడ్ల విస్తరణ జరుగుతున్న



సందర్భంలో డ్రైనేజ్ కాలువలలోకి మట్టి పడడం వలన రహదారుల మీదపై మురికి నీరు ప్రవహించడం వలన పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ప్రజలకు నీటి సమస్య రాకుండా మీ అధికార యంత్రాంగం బాధ్యతగా చూసుకోవాలని జనసేనపార్టీ నగర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రాప్తాడు ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్యదర్శి సిద్దు, అర్బన్ నాయకులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, రోళ్ల భాస్కర్, వెంకట్ నారాయణ, విశ్వనాధ్, అశోక్, సంపత్, నాగార్జున, మల్లీ, వీరమహిళ రూప పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం



**శ్రీకాకుళం (జనస్వరం) :** నియోజకవర్గంలోని స్థానిక దమ్మల వీదిలో నివాసముంటున్న బాబురావు అనే యువకుడు ఈ మధ్యనే క్యాన్సర్ వ్యాధితో మరణించారు. వృతిరీత్యా డ్రైవర్ అయిన బాబురావు కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకుని వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో 39వ వార్డు లోని జనసేన నాయకులు కామేష్, తేజ విషయాన్ని ఆస్ట్రేలియాలోని జనసేన నాయకులు సనపల సంజయ్‌కు తెలియచేసారు. ఆయన స్పందించి తక్షణ సహాయంగా రూ.15 వేలను ఆ కుటుంబానికి ఆర్థిక సాయంగా పంపించారు. శ్రీకాకుళం జనసేన పార్టీ నాయకులు ఉదయ్, గురు ప్రసాద్ అధ్వర్యంలో బాబురావు కుటుంబ సభ్యులకు రూ.15 వేలు రూపాయలకు అందించారు. కష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు బాబురావు భార్య జనసేన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రవీణ్, నవీన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శ

**గురజాల, (జనస్వరం) :** నియోజకవర్గం పల్లెగుంత గ్రామ జనసైనికుడు దీకొండ వేణు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆయన దినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేణు కుటుంబానికి పవన్ కళ్యాణ్, రాష్ట్ర పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వేణుని కోల్పోవడం పార్టీకి తీరని లోటని, ఆయన స్థానాన్ని ఎవరు భర్తీచేయలేరన్నారు. అలాగే జనసేన పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకి, జనసైనికుడికి పార్టీ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. గురజాల మండల అధ్యక్షులు ఉప్పిడి నరసింహారావు, పిడుగురాళ్ల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, దాచేపల్లి అధ్యక్షులు మందపాటి దుర్గారావు, మాచవరం అధ్యక్షులు బొమ్మా శ్రీనివాసరావు, రాజుపాలెం అధ్యక్షులు తోట నర్సయ్య, గురజాల చిరంజీవి యువత అధ్యక్షులు ఎర్నాని రామకృష్ణ, బావన్నారాయణ తవిటి, మణికంఠ, బడిదెల శ్రీనివాసరావు, బయ్యవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకరాపల్లి థర్మల్ మృతులకు ఘన నివాళులు

**టెక్కలి, (జనస్వరం) :** సంతబొమ్మాలి మండలం పోతినాయయుడు పేట గ్రామంలో 2011 ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన ఉద్యమకారులకు టెక్కలి జనసేనపార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ జీఓ నెంబర్ 1108ని వెంటనే రద్దు చేయాలని ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన పోలీసు కేసులను భేషరుతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తన పాదయాత్రలో భాగంగా ప్రస్తుత సీఎం జగన్ రెడ్డి నాడు టెక్కలిలో 2018 డిసెంబర్ 21న ఈ ప్రాంత పర్యటనలో ఈ ప్రాంత వాసులకు ఇదే హామీ ఇచ్చారని, నేడు వారు



అధికారంలోకి వచ్చి సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే 1108 జీవోను రద్దు చేసి, ఉద్యమకారులపై పెట్టిన కేసులను కూడా రద్దు చేస్తామని కణితి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీ అభ్యర్థి మెట్ట రామారావు మాట్లాడుతూ వచ్చే ఏడాదికి పుష్కర కాలం అవుతున్న ఈ సమస్య పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరమని, ప్రభుత్వం వెంటనే స్పంది ంచి 1108 జీఓను వెంటనే రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసేన టెక్కలి నియోజక వర్గంలోని నాలుగు మండలాల జన సేన నాయకులు, ఎంపీటీసీ అభ్య ర్థులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూళ్ళూరుపేటలో ఆత్మీయ సమావేశం



**నెల్లూరు (జనస్వరం) :** సూళ్ళూరుపేట నియోజకవర్గం పెర్నాడు, కోరిడి, దామరాయి గ్రామాల్లో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఇన్సూరన్స్ కిట్ల పంపిణీ చేశారు. జనసైనికుల పిలుపు మేంకు ఆ గ్రామాల్లో జనసేన నాయకులు పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులు తెలుసుకున్నారు. ఒక్క 10 కిమీల తారు రోడ్డు వారి చిరకాల కల అని ఆ గ్రామస్తులు తెలియజేశారు. రోడ్డు లేనందున అక్కడి పిల్లలు చదువుకు దూరమవుతున్నారన్నారు. ముఖ్యం గా ఆడపిల్లలు సరైన రవాణా సౌకర్యం లేక ఆ గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఏదైనా అత్యావసరం అయినప్పుడు అంబులెన్స్ కూడా ఆ గ్రామాలకి వెళ్లలేని పరిస్థితి లేదన్నారు. పాలకులు ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారు కానీ ఆ తరవాత మమ్మల్ని ఎవరు పట్టించుకోరని ఆ గ్రామ ప్రజలు బాధపడ్డారు. ఈసారి జనసేనకు అవకాశం ఇస్తే మీ సమస్యకి ఒక చక్కటి పరిష్కారం మేము చూపిస్తామని జనసేన నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్ మండల ఉపాధ్యక్షుడు, మండల ప్రధాన కార్యదర్శి తీపలపూడి రమణ, మండల ప్రధాన కార్యదర్శి మేకల మురళి, సుబ్బరాజు తదితర జన సైనికులు పాల్గొన్నారు.

## మిరియాలు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి
### అరకు జనసేన నాయకులు

**అరకు, (జనస్వరం) :** అరకు వేలి మండలం పేదలబుడు పంచాయతీ పరిధిలో గల గర్డగుడ గ్రామంలో సోమవారం ఉదయం జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, అల్లంగి రామకృష్ణ, ఎల్బీ. రవీంద్ర ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో పర్యటించారు. అలాగే ఇంటింటికి జనసేన మాటలు, సిద్ధాంతాలు తీసుకెళ్తు, గిరిజనులతో సమావేశమై సమస్యల పట్ల చర్చించారు. ముఖ్యంగా గిరిజనుల పండించిన మిరియాల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం లేదని జనసేన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజనులు పండించిన మిరి



యాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం గిరిజనులు పండిం చిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని గిరిజనులతో నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి నిరసన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసైనికుల సంక్షేమమే అధినేత ధ్యేయం

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)**



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు శిబిరాన్ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ చరిత్రలోనే కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచించి పార్టీ క్రియాశీలక సభ్యులకు జీవిత భీమా సౌకర్యాన్ని కల్పించారని, ఈ అవకాశాన్ని ప్రతీ జనసైనికులు, వీరమహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం ఐదు వందల రూపాయలు పెట్టి క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే రూ.ఐదు లక్షలు జీవిత భీమా, అలాగే రూ.ఏభైవేలు వరకు హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం ప్రమాదభీమాను పార్టీ కల్పిస్తుందన్నారు. విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆదేశాలు మేరకు ఏర్పాటు చేసిన క్రియాశీలక సభ్యత్వ శిబిరానికి మంచి స్పందన లభించిందని, ఇదేస్ఫూర్తితో మరిన్ని శిబిరాలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పలువురు సభ్యత్వాలు తీసుకున్న ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు మజ్జి శివశంకర్, డాక్టర్ మురళి మోహన్, చెల్లూరి ముత్యాల నాయుడు, లోపింటి కళ్యాణ్, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, అబ్బు, సత్యనారాయణ, రాంబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో జనసేన పార్టీలోకి చేరికలు



**మాడుగుల, (జనస్వరం) :** నియోజకవర్గంలోని వీరవిల్లి అగ్రహారం గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన వీరవిల్లీ అగ్రహారం గ్రామ యువకులు మొగ్గా శ్రీనివాస్, మొగ్గా దివాకర్ లను మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ చేతుల మీదుగా జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా వారికి పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలును గురించి వివరించారు. అలాగే క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, అధికార పార్టీ వైఫల్యాలను, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి ఐతే జరగబోయే పరిపాలన ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్లు వివరించి పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని చెప్పి వారినీ జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ వీర మహిళ గుమ్మడి రేవతి, మాడుగుల మండల పరిధిలోని గల జనసైనికులు, వీరవిల్లి అగ్రహారం గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## సీతంపేట మండల ఆత్మీయ సమావేశం

**సీతంపేట, (జనస్వరం) :** మండలంలోని మండ పంచాయతీ పరిధిలోని నారాయణ గూడ గ్రామాన్ని పాలకొండ జనసేన నాయకులు సందర్శించారు. అనంతరం గ్రామంలోని యువకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే క్రియాశీలక సభ్యత్వాలు తీసుకునేలాగా కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు శ్రీకాంత్, ఉపేంద్ర, విశ్వనాథ్, గంగూలీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి డివిజన్‌లో 100 మంది క్రియాశీలక సభ్యులు ఉండాలి

- కచ్చితంగా పార్టీ ప్రభావం రాజకీయంగా కనిపిస్తుంది
- క్రీయాశీలక సభ్యులతో పోటీ చేసే అభ్యర్ధికి బలం చేకురుతుంది
- జనసేన పార్టీ పీఏసీ సభ్యులు నాదెండ్ల మనోహర్




**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేనపార్టీ బలోపేతం కావాలంటే ఒక్కో డివిజన్ లో కనీసం వంద మంది క్రియాశీలక సభ్యులు ఉండాలి.. అప్పుడు కచ్చితంగా మన పార్టీ ప్రభావం రాజకీయంగా కనిపిస్తుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అటువంటి బలమైన క్రియాశీలక సభ్యులతో బృందం ఉంటే పోటీ చేసిన అభ్యర్థికి ఉండే ధైర్యం వేరన్నారు. ఒక్క ఫోన్ కాల్ తో వారంతా మనకోసం నిలబడడానికి వస్తారన్న నమ్మకం ఉంటేనే పోరాటం చేయగలుగుతామన్నారు. ఆదివారం ఉదయం తెలంగాణలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులు రామ్ తాళ్ళూరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "క్రియాశీలక సభ్యులు మన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ భావజాలాన్ని ముం దుకు తీసుకువెళ్తారు. క్రియాశీలక సభ్యులకు పార్టీ అండగా నిలిచి భరోసా ఇచ్చేందుకే పవన్ కళ్యాణ్ బీమా సదుపాయాన్ని తీసుకువచ్చారు. దురదృష్టకర సంఘటనలు జరిగినప్పుడు రూ.5 లక్షల రూపాయిలు ఇచ్చి ఆ సభ్యుడి కుటుం బానికి ఏ విధంగా భరోసా ఇవ్వగలిగామో అంతా చూశారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 38 మందికి పవన్ కళ్యాణ్ తరఫున స్వయంగా వెళ్లి ఆ మొత్తాన్ని అందించాం. జిల్లా నాయకత్వం మొత్తం కలసి ఇంటికి వెళ్లి ఆ భరోసా నింపినప్పుడు ఆపదలో అండగా నిలిచామన్న ధైర్యం వారిలో కలిగింది. చెక్కులు ఇచ్చిన వారిలో 36 చిన్న చిన్న కుటుం బాలే. రోజువారీ పనులు చేసుకునే కుటుంబాల నుంచి వచ్చినవారే. పవన్ కళ్యాణ్ మీకు అండగా ఉన్నారన్న నమ్మకాన్ని కష్టాల్లో ఉన్న కుటుంబాలకు కల్పించాలి. జనసేన పార్టీ సభ్యత్వం తీసుకునే ప్రతి క్రియాశీలక సభ్యుడికీ ప్రత్యక గౌరవం ఇవ్వడంతో పాటు ప్రతి జిల్లాలో రాజకీయంగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. తెలంగాణ రాష్ట్రంలో కూడా నాయకులు, బాధ్యులు చురుగ్గా పాల్గొని క్రియా శీలక సభ్యత్వాలను చేయాలి.

ఈ సభ్యుల ద్వారా పార్టీ కార్యక్ర మాలను ముందుకు తీసుకువెళ్లడంతో పాటు ప్రజలకు చేరువ కావచ్చు. మొదటి విడత 98 వేల సభ్యత్వాలు చేసినప్పుడు చాలా మంది బీమా గడువు నవంబర్, డిసెంబర్ నెలల్లోనే ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఈ ప్రక్రియ నిర్వహిం చాలని నిర్ణయం తీసుకున్నప్పుడు మార్చి వరకు గడువు పెంచేందుకు పవన్ కళ్యాణ్ మిగిలిన మొత్తాన్ని చెల్లించారు. గతంలోనూ క్రియాశీలక సభ్యుల కోసం రూ.కోటి విరాళం అందించారు. 14వ తేదీన నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్స వానికి తెలంగాణ నుంచి కూడా అంతా కలసి వచ్చి సత్తా చాటాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, వంగ లక్ష్మణ్ గౌడ్, సంపత్ నాయక్, మండపాక కావ్య, దుంపటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తలకు అండగా ఉండే

## ఏకైక పార్టీ జనసేననే

**జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి**

**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ మాత్రమే కార్యకర్తలకు పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పీఏసీ సభ్యులు పాలవలస యశస్వి పేర్కొన్నారు. అందుకే క్రియాశీలక కార్యకర్తలకు ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా అందిస్తున్నట్టు వివరించారు. కొత్తవలస జంక్షన్ లో మంగళవారం పార్టీ నాయకులు గొరపల్లి రవికుమార్, గొరపల్లి చినబాబు ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలకు ఐదు లక్షల రూపాయలు విలువ చేసే ప్రమాద బీమాతో కూడిన క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా యశస్విని మాట్లాడుతూ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కనుకే ఇక్కడ అందరినీ జనసైనికులుగా సంబోధిస్తామని పేర్కొన్నారు. త్వరలో క్రియాశీలక జనసైనికులందరికీ సభ్యత్వం పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్తిబాబు, వబ్బిన సన్యాసినాయుడు, సేనాపతి కొండలరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. జనసైనికులంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేపాడ జెడ్పీటీసీ అభ్యర్థి సుంకరి అప్పారావు, పార్టీ పార్లమెంటరీ కమిటీ సభ్యులు మల్లువలస శ్రీను, జొన్నపల్లి సత్తిబాబు, కొత్తవలస మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ గాలి అప్పారావు, కొత్తవలస ఎంపీటీసీ అభ్యర్థి నక్కరాజు సతీష్, నియోజకవర్గ నాయకులు పెదిరెడ్ల రాజశేఖర్, నాయకులు గురజాడ వెంకటేష్, శ్రీనివాస రాజు, లింగాల హరీష్, పెంటకోట శ్రీను, గుమ్మడి వెంకటరావు, బొడ్డు రాం బాబు, ముచ్చకర్ల శ్రీను, ఇరోతి బాబూరావు, ఇరోతి శివాజీ, ఉగ్గిన నాగరాజు, తూరిబిల్లి రాము, ఇల్లపు సంతోష్, జనసైనికులు పాల్గొన్నారు.



## రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**రిజిస్టర్ పోస్టు ద్వారా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు**




**రాజంపేట, (జనస్వరం) :** రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని రిజిస్టర్ పోస్టు ద్వారా కలెక్టర్‌కి అభ్యంతరాలను తెలపాలని జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జనసేన పార్టీ తరఫున 200 పైగా జనసేన నాయకులు, కార్యకర్తలు, రాజంపేట పుర ప్రజలు కలెక్టర్‌కి రిజిస్టర్ పోస్టు ద్వారా మహాశివరాత్రి సందర్భంగా పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ కేంద్రంగా అన్ని అర్హతలు ఉండి, అన్ని సదుపాయాలు మంచి నీటి వసతులు ఉన్నాయని రాష్ట్ర జిల్లాల ఏర్పాటు చట్టం 1974 ప్రకారం పరిపాలన సౌలభ్యం, అభివృద్ధికి అన్ని విధాల అనువైన ప్రాంతం అని అన్నారు. బ్రిటిష్ పరిపాలన నుండి రెవెన్యూ కేంద్రంగా ఉన్న, శ్రీనివాసునికి వేలాది కీర్తనలు రాసిన అన్నమయ్య జన్మస్థలంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజంపేట నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చే వరకు అధికార పార్టీ నాయకులు వారి పదవులకు రాజీనామా చేసి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రజల దృష్టిలో రాజంపేట ద్రోహులుగా మిగిలిపోతారని తెలిపారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే 1200 డిజిటల్ సిగ్నేచర్ క్యాంపెయిన్ చేశామని, జేఏసీ తరఫున రాజంపేట గ్రామాల నుండి ఐదు వేల పైగా పోస్ట్ కార్డుల ద్వారా కలెక్టర్‌కి వినతి పత్రాలు అందించామని అన్ని పంచాయతీల్లో సర్పంచ్ నుంచి కుల సంఘాల, విద్యార్థి సంఘాల, ఉద్యోగ సంఘాల, అన్ని పార్టీల నాయకుల నుండి వినతి పత్రాలను కలెక్టర్‌కి నేరుగా ఈమెయిల్ ద్వారా రిజిస్టర్ పోస్టు ద్వారా రాజంపేట నుండి అత్యధిక స్థాయిలో ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేశారు. జిల్లాల విభజన ప్రక్రియ మొదలై 30 రోజులైనా ప్రజలలో రాజంపేటకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను ప్రభుత్వానికి వివిధ రకాల నిరసనల రూపంలో ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోతే జనసేన పార్టీ తరఫునుండి న్యాయపోరాటం చేస్తామని రాజంపేట జనసేన పార్టీ నాయకుడు బాలసాయికృష్ణ మీడియా సమావేశంలో తెలియజేశారు.

# క్రియాశీలక సభ్యత్వ శిబిరాలకు అనూహ్యమైన స్పందన

## విజయనగరంలో..



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు శిబిరాన్ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) విజయనగరం కోట వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాలకు ప్రజలనుంచి అనూహ్యమైన, ఊహించని స్పందన లభిస్తుందని, జనసేన పార్టీ సిద్ధాంతాలను, అధినేత ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని, కార్యకర్తల సంక్షేమమే జనసేన లక్ష్యమని, భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం చూడట్లేదని, కేవలం జనసేన పార్టీ మాత్రమే కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించి ఈ జీవితభీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ అవకాశాన్ని ప్రతీ జనసైనికులు, వీరమహిళలు, జనసేన, మెగాఫ్యామిలీ అభిమానులు విని యోగించుకోవాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు శిబిరంలో జనసేన పార్టీ యువ నాయకులు చెల్లూరి ముత్యాల నాయుడు, సారికి విశ్వనాథ్, డాక్టర్ మురళీ మోహన్, లోపింటి కళ్యాణ్, దాసరి యోగేష్, రాగోలు సాయి కిరణ్, వాసు, శ్రీను పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో..



గ్రామంలో జనసైనికుల శ్రేయస్సు కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రతి ష్టాత్మకంగా మొదలు పెట్టిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వంతంగా జనసేన నాయకులు ప్రారంభించారు. తాళ్లపూడి గ్రామంలో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ.5 లక్షల జీవిత భీమా సౌకర్యం, 50,000 రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించారు. ఏది అయినా ప్రమాదంలో మరణించినట్లైతే రూ.5లక్షలు పార్టీ తరుపున ఇచ్చారు. ప్రతి జనసేన కార్యకర్త సభ్యత్వంలో భాగస్వాములై సభ్యత్వం లేదా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. అధిక సంఖ్యలో జనసేన సభ్యత్వం నమోదు చేయించుకున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో నమోదు కార్యక్రమం ఇలాగే జరగాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. పోతుల దుర్గాప్రసాద్, ఉప్పులూరి భద్రం, కొనగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేమూరులో..



మండలంలోని కుచెళ్ళపాడు గ్రామంలో గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు. అనురాధ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ. 5 లక్షల రూపాయల జీవిత భీమా సౌకర్యం, రూ.50,000ల ప్రమాద భీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఏది అయినా ప్రమాదంలో మరణించినట్లైతే 5లక్షలు పార్టీ తరుపున ఇవ్వడం జరుగుతుంది. కావున ప్రతి జనసేన కార్యకర్త సభ్యత్వంలో భాగస్వాములై సభ్యత్వం లేదా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. అధిక సంఖ్యలో జనసేన సభ్యత్వం నమోదు చేయించుకున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో నమోదు కార్యక్ర మం ఇలాగే జరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 63 కొత్తగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశారు. సోమరౌతు బ్రహ్మం, కుచెళ్ళపాడు యువత, వేమూరు మండల జనసైనికులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో..




జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోరుతూ రూ. 500లకే రూ.5,00,000 లక్షల ప్రమాద భీమా ప్రమాదవశాత్తు వైద్యశాలలో చేరితే రూ.50,000లు వరకు వచ్చేటట్టు క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ నలిశెట్టి శ్రీధర్ ఆత్మకూరు పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఏ పార్టీ తమ కార్యకర్తల కోసం ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని, కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి జనసేన కార్యకర్త ఉపయోగించుకోవాలని ముఖ్యంగా యువకులు ఖచ్చితంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురంలో..



ఆంధ్రప్రదేశ్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై చేసిన పోరా టాలు, దానాలు ఒక కరపత్రంగా ముద్రించి, మార్కాపురం సాయి బాలాజీ థియేటర్ వద్ద, "భీమ్లా నాయక్" సినిమా రిలీజ్ సందర్భంగా కరపత్రాలు అందరికీ పంచారు. అలాగే సామాన్య ప్రజలకు జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వం గూర్చి వివరించారు. అలాగే దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ చాలా మంది జనసైనికులు సినిమా అభిమానులుగా ఉన్నారని వారిని రాజకీయ అభిమానులుగా మార్చడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సురేష్ బాబు, జనసైనికులు, వీరీశెట్టి శ్రీను, హరి పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్‌లో...



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యాల యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోరుతూ రూ.500లకే రూ.5,00,000 లక్షల ప్రమాద భీమా, ప్రమాదవశాత్తు వైద్యశాలలో చేరితే రూ.50,000లు వరకు వచ్చేటట్టు క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఏ పార్టీ తమ కార్యకర్తల కోసం ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి జనసేన కార్యకర్త ఉపయోగించుకోవాలని ముఖ్యంగా యువకులు ఖచ్చితంగా ఉపయోగించుకోవాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నాగేంద్ర, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో..



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, తిరు పతి ఇంఛార్జ్ కిరణ్ రాయల్ నాయకులకు దిశానిర్దేశం ఇచ్చారు. గత సంవత్సరం తొలిదశలో సభ్యత్వం తీసుకున్న ప్రతీ జనసైనికులు, వీరమహిళలు క్రియాశీలక సభ్యత్వం రెన్యూవల్ చేయించుకోవాల్సిందిగా మనవి చేస్తూ, సభ్యత్వం రెన్యూవల్ చేయించుకోవడం ద్వారా ప్రమాదం జరిగితే 5 లక్షల రూపాయలు జీవిత భీమాసేవలు నిరంతరాయంగా పొందగలరని అదే విధంగా 50 వేల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని, కొత్త వారు ఇప్పుడు మీకు తిరుపతి నందు అందుబాటులో సభ్యత్వ నమోదు చేస్తున్న వారి వద్ద చేయించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర నాయకులు, పగడాల మురళి, కత్తి మమత, వనజ, జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, బాబ్జీ, హేమ కుమార్, కీర్తన, మరియు సుమన్ బాబు, అమృత, మనోజ్, బాల, చరణ్, కిశోర్, సాయి దేవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో..



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసైనికుల భద్రత, వారికి భరోసా కొరకు చేపట్టినటువంటి ఒక గొప్ప కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వ కార్య క్రమం అని వంగ లక్ష్మణ్ గౌడ్ అన్నారు. ఈ గొప్ప కార్యక్రమం ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లాలో గత సంవత్సరం ముందుకు తీసుకెళ్లారు. ఈ సంవత్సరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఈ యొక్క మలిదశ సభ్యత్వ కార్యక్రమం మరింత బలంగా తీసుకెళ్లేలనే అంశంపై వంగ లక్ష్మణ్ గౌడ్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులతో కలిసి దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ముఖ్య నాయకులు రేచర్ల శేఖర్, జానీ, గోపాస్ కురుమన్న, సూర్య, జెర్రిపాటి చంద్ర శేఖర్, గోపాస్ రమేష్, ఎస్పీ సూర్య, శ్రీనివాస్ నాయక్, ఉమ్మడి జిల్లా నాయకులు పగడాల రాఘవేంద్ర (పీఆర్), సురేందర్ గౌడ్, శరత్ గౌడ్, శ్యామ్, గౌరవ్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండపేటలో..



జనసేనపార్టీని నమ్ముకున్న వారికి అండగా నిలిచే సత్తా ఒక్క జనసేనాని పవన్ కళ్యాణ్‌కి మాత్రమే ఉందని మండపేట నియోజకవర్గం, రాయవరం మండలం, చెల్లూరు ఎంపీటీసీ-1 గొల్లపల్లి అనురాధ అన్నారు. ఈ నెల 7వ తారీఖుతో పార్టీ సభ్యత్వాల నమోదు గడువు ముగుస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు, పవన్ అభిమానులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీలో సభ్యత్వం తీసు కున్న వారిలో ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రమాదాలలో మృతి చెందితే పార్టీ తరపున వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రమాదాలలో ఎవరైనా గాయపడితే 50 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఇప్పటికే పలువురు జనసైనికులకు ఇదే విధంగా పలు ఆర్థిక సహాయలు అందించడం జరిగిందన్నారు. 18 సంవత్స రాలు నుండి 70 ఏళ్ళ లోపు వయస్సు వారంతా ఈ సభ్యత్వ నమోదు పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9849208813, 9963101055, నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని అనురాధ కోరారు.

## ఉదయగిరిలో..



జనసేన పార్టీ క్రియాశీలక సభ్య త్వం నమోదు కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజక వర్గం కొండాపురం మండలం కొమ్మి పంచాయతీ రామానుజ పురం గ్రామంలో మండల అధ్య క్షులు ఆకుల వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకున్న వారిలో ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రమాదాలలో మృతి చెందితే పార్టీ తరపున వారికి రూ.5 లక్షల సాయం అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రమాదాలలో ఎవరైనా గాయపడితే రూ.50 వేల వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఇప్పటికే పలువురు జనసైనికులకు ఇదే విధంగా పలు ఆర్థిక సహాయలు అందించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నుండి 70 ఏళ్ళ లోపు వయస్సు వారంతా ఈ సభ్యత్వ నమోదు పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాయి, దాసరి రమేష్, బత్తల అఖిల్, నల్లబోతుల మనోహర్, బొడుగు మహేంద్ర పాల్గొన్నారు.

## మండపేటలో..



సమాజంలో నవ చైతన్యం, మార్పు తెచ్చే దిశగా భవిష్యత్లో జనసేన పార్టీ ఉప్పె నలా ఎగసిపడుతుందని మండపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 7తో పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు గడువు ముగుస్తుందన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి అండగా నిలిచే సత్తా ఒక్క జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఈ నెల 7న పార్టీ సభ్యత్వాల నమోదు గడువు ముగుస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణు లు, పవన్ అభిమానులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకున్న వారిలో ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రమాదాలలో మృతి చెందితే పార్టీ తరుపున వారికి రూ.5 లక్షల సహాయం అందిస్తారని పేర్కొ న్నారు. ఒకవేళ ప్రమాదాలలో ఎవరైనా గాయపడితే రూ 50 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఇప్పటికే పలువురు జనసైనికులకు ఇదే విధంగా పలు ఆర్థిక సహాయలు అందయన్నారు. 18 సంవత్సరాలు నుండి 70 ఏళ్ళ లోపు వయస్సు వారంతా ఈ సభ్యత్వ నమోదు పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండపేట నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం పూర్తి వివరాలకు 9441857117 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

## మర్రిపాడులో పల్లె పల్లెకు జనసేన పార్టీ విస్తరణ



**నెల్లూరు (జనస్వరం) :** మర్రిపాడు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పల్లె పల్లెకు జనసేన సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు ప్రమీలా చేతుల మీదుగా రెండు జనసేన పార్టీ సిమెంటు బెంచ్ లు ప్రారంభించారు. పడమటి నాయుడుపల్లి గ్రామంలో గంటా అంజి అధ్యక్షతన చుంచులూరు గ్రామంలో చీలపోగు అశోక్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ప్రమీల మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్నా జనసేన, జిల్లా సంయుక్త కార్యదర్శి వనం పవన్, మండల ఉపాధ్యక్షుడు ఉదయ్ రామిరెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, పెంచలరావు, శిల్పం మనోజ్, ప్రకాష్ బగాది, గంగయ్య, ఈరుపోతు మణికంట, కుంటా ప్రసాద్ జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కార్యకర్తల కుటుంబాలకు
## నిత్యావసర సరుకుల పంపిణీ



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ "రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు" పెంద్యాల శ్రీలత ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని జనసేన పార్టీ నిరుపేద కార్యకర్తల కుటుంబాలకు 25కేజిల బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందిన అనంతపురం నగరంలోని బీజేపీ కాలనికి చెందిన జనసేన కార్యకర్త గుండె సంజీవరాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి 25కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పెంద్యాల శ్రీలత అందించి గుండె సంజీవరాయుడు పిల్లల విద్యాభివృద్ధికి పెంద్యాల హరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి, జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, సంయుక్త కార్యదర్శి దేవరకొండ జయమ్మ, నాయకులు పెంద్యాల చక్రధర్, రోడ్ల భాస్కర్, తోట ప్రకాష్, టీ.ఎన్.అంజి, ఎంవీ.శ్రీనివాస్, ఆకుల ప్రసాద్, ముని, సుమన్, వంశీ, చిరు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడికి జనసేన ఆర్ధిక సాయం




**శ్రీకాకుళం, (జనస్వరం) :** శ్రీకాకుళం నియోజకవర్గం దమ్మల వీధి 40వ వార్డులోని నివాసముంటున్న కొండా మూర్తి, వనజ దంపతులు కుమారుడు కొండా సోహిత్ పుట్టినప్పటి నుంచి ఆటిజం వ్యాధితో బాధపుతున్నాడు. థెరపీ సెషన్స్ కి నెలకు 30 నుంచి 40 వేలు వరకు ఖర్చు అవుతుందని, బ్యానర్ లు కట్టుకుని జీవనం సాగించే తమకు చికిత్స చేయించే ఆర్థిక పరిస్థితి లేదని ఆ దంపతులు దాతలను ఆశ్రయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు కామేష్, తేజ ఆస్ట్రేలియా జనసేన ఎన్నారై విభాగంలో కీలకంగా పనిచేస్తున్న సనపల సంజయ్ కు పరిస్థితి వివరించగ, సోహిత్ కు 20వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. శ్రీకాకుళం జనసేన నాయకులు ఉదయ్, గురుప్రసాద్ అధ్వర్యంలో సోహిత్ కు సహాయాన్ని అందించారు. తమ కుమారుడి చికిత్సకు అండగా నిలిచినందుకు మూర్తి దంపతులు జనసేన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నవీన్, ప్రదీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి జిల్లా కోసం ఆమరణ నిరాహారదీక్షకు జనసేన మద్దతు

**మదనపల్లి, (జనస్వరం) :** మదనపల్లి జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు చేస్తామని ప్రకటించిన రోజు నుండి ఈ రోజు వరకు పలు రకాల నిరసన కార్యక్రమాలు మదనపల్లెలో చేపట్టారు. ఈ కార్యక్రమాలకు జనసేన అదే విధంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికుతున్నారు. మదనపల్లి జిల్లా కోసం బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్, జనసేన వివిధ రాజకీయ పార్టీలు బస్టాండ్‌లో ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు ఇచ్చారు. అలాగే జనసేనపార్టీ ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని పోలీసులు ధ్వంసం చేశారు. దీనిని నిరసిస్తూ మదనపల్లి జిల్లా సాధన జేఏసీ సభ్యులు, బందరు గౌతం తన స్వగృహంలోనే ఆమరణ నిరాహార దీక్ష కు కూర్చోవడం జరిగినది. మదనపల్లి జిల్లాగా ప్రకటించి అంతవరకు మదనపల్లె జిల్లా ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదే విధంగా నిరాహార దీక్ష చేపట్టిన బందెల గౌతమ్ కు జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత సంపూర్ణ మద్దతు ఇస్తూ దీక్షలో పాల్గొన్నారు.




ఈ కార్యక్రమంలో మద ˊనపల్లి జిల్లా జేఏసీ సభ్యులు, జిల్లా సాధన జేఏసీ సభ్యులు, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు తగవు?
### జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్



**పెందుర్తి, (జనస్వరం) :** ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్న అప్రజాస్వామిక, అరాచక విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పీవీజీ ప్రసాద్ రెడ్డిని వెంటనే రీకాల్ చేయాలని జనసేనపార్టీ, విద్యార్థి, యువజన, ప్రజా అభ్యుదయ, దళిత, బహుజన సంఘాలు శాంతియుతంగా నిర్వహిస్తున్న ఛలో ఆంధ్ర యూనివర్సిటీ కార్యక్రమంలో పాల్గొనకుండా ఉండుట కొరకు సిఆర్‌పిసి సెక్షన్ 151 క్రింద జనసేన పార్టీ 88 వార్డ్ నాయకులు జనార్ధన శ్రీకాంత్ వబ్బిన ను ముందస్తు అరెస్టు చేసి అక్రమంగా నిర్బంధించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారు. ఇటువంటి నిరంకుశ ప్రభుత్వాలు అన్నీ కూడా చరిత్రలో కుప్పకూలిపోయాయి. వచ్చే ఎన్నికల్లో ఈ వైసీపీ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుంది. ప్రభుత్వ నిరంకుశ వైఖరిని, అక్రమ అరెస్టులను జనసైనికులు, ప్రజలు అందరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. ఛలో ఆంధ్ర యూనివర్సిటీ ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు.

## అయ్యా! స్పీకర్ బాపట్ల మున్సిపాలిటీపై దృష్టి సారించండి
### జనసేన నాయకులు గోగన ఆదిశేషు

**బాపట్ల, (జనస్వరం) :** గుంటూరు జిల్లా బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా బాపట్ల నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగుల సమస్యలను గాలికి వదిలేసి సన్మానాలు, ఊరేగింపులు చేయించుకుంటున్నారని వాపోయారు. బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని మురుగు కాలువల వల్ల దోమలతో, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులను, వృద్ధులను పట్టించుకోకుండా గుర్రాల మీద ఊరేగింపు చేయించుకుంటూ ఉన్నారు. కొత్త బస్టాండు దగ్గర ఉన్న తూర్పు సత్రంలో స్థలం కులమతాలతో సంబంధం లేకుండా వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. గరుడాచలం నాయుడు ఆ స్థలం ఇవ్వడం జరిగింది. ఆయన విగ్రహాన్ని కొత్త బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి మురళి కృష్ణ, కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.




### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
## చిలకం మధుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**ధర్మవరం, (జనస్వరం) :** ధర్మవరంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ విచ్చేసారు. అనంతరం వారు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి మాట్లాడుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే మార్చి 14వ తేదీన ఆవిర్భావ సభకు ధర్మవరం నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్స్, జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి చేరికలు




**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ చేతుల మీదగా చేజర్ల మండల ఇంచార్జ్ బండి అనిల్ రాయల్ ఆధ్వర్యంలో చేజర్ల మండలం నుండి పలువురు జనసేన పార్టీలో చేరారు. వారందరికి నలిశెట్టి శ్రీధర్ పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జనసేన పార్టీకి యువకులే బలమని రాబోయేది జనసేన ప్రభుత్వమేనని తెలియజేస్తూ నూతనంగా పార్టీలో చేరిన జనసైనికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రసాద్, హరిబాబు, హరీష్, బలరాం, కళ్యాణ్, జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వం - భద్రమైన భవితవ్యం

## జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్



**పెందుర్తి, (జనస్వరం) :** విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం, 88 వార్డ్, ఈ గంగవరం గ్రామంలో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో దూరదృష్టితో క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం మొదలు పెట్టారని, భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో ఇన్సూరెన్స్ మీద అంతగా అవగాహన ప్రజలకు ఉండదు అని కావున క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వాళ్లకి అనుకోకుండా ఎటువంటి ప్రమాదం జరిగితే వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేలు, మరణించినట్లయితే కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి జనసైనికుడు ఈ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు. నాయకులు జనార్ధన శ్రీకాంత్ వబ్బిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కోసం మాట్లాడుతూ ఫిబ్రవరి 21న అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతులమీదుగా 2022-23 క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించారని, గత సంవత్సరం మన ఆంధ్రప్రదేశ్ లో సుమారు లక్షకు పైగా క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నారని, గత సంవత్సరం క్రియాశీలక సభ్యత్వం తీసుకొని అకస్మాత్తుగా మరణించిన 38 మందికి 5 లక్షల రూపాయలు చెక్కు వారి కుటుంబానికి అందజేశామని, అదేవిధంగా అకస్మాత్తుగా ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యి వైద్యం నిమిత్తం 50 వేలు రూపాయలు అందజేసినట్లు తెలిపారు. గత సంవత్సరం పెందుర్తి నియోజకవర్గలో ఏడు మెట్ల మర్రిపాలెంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జనసైనికుడు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు క్రియాశీలక సభ్యత్వంలో పాలు పంచుకోవాలి అని, చివరి తేదీ మార్చి 7 తారీకు కావున అందరూ తొందరగా సభ్యత్వం చేసుకోవాలని కోరారు. వీర మహిళ పార్వతి మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధి చెందుతుంది మనమందరం పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచే దానిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవింద్, శ్రీను, రాజు, రాము, ప్రసాద్, గోపి, జనసైనికులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వాల కోసం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం

**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వాలు ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని, దాన్ని ప్రతీఒక్కరికీ తెలిసేలా సోషల్ మీడియాలలో జనసైనికులంతా ప్రచారం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పాలవలస యశస్వి అన్నారు. శనివారం క్రియాశీలక సభ్యత్వాల శిబిరాలను విజయనగరం నియోజకవర్గ పరిధిలో ద్వారపూడి, గుంకలాం గ్రామాల్లో నిర్వహించి, ఆయా గ్రామాల్లో పర్యటించి సభ్యత్వాలకోసం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏరాజకీయ పార్టీ కూడా ఇంతవరకు కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించలేదని,కేవలం జనసేన పార్టీకి మాత్రమే చెల్లిందని, ఈ అవకాశాన్ని ప్రతీఒక్క కార్యకర్త వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. గ్రామాల్లో వైసీపీ పాలనపై ప్రజలంతా ఎంతో విసుగు చెందారని,పవన్ రావాలి, పాలన మారాలి అని అందరూ జనసేనకు మద్దతు ఇస్తూ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), లాలిశెట్టి రవితేజ, మిడతాన రవికుమార్, బొబ్బాది చంద్రనాయుడు, ఆర్.ఎర్నాయుడు, సైలాడ అనిల్, ద్వారపూడి, గుంకలాం గ్రామం నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వంపై అవగాహన

**- జనసేన పార్టీలో రూ. 500 పార్టీ సభ్యత్వం చెల్లిస్తే రూ. 5 లక్షలు బీమా**

**- ప్రమాదంలో గాయపడితే 50 వేలు ఆర్థిక సాయం**

**- సోమవారంతో ముగియనున్న సభ్యత్వ నమోదు**



**వీరఘట్టం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, విక్రమపురం గ్రామంలో జనసేన నాయకులు జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుంటే పార్టీ కార్యకర్తలకు 5 లక్షల రూపాయలు బీమా, 50 వేల రూపాయలు ప్రమాద పరిహారం వస్తుందని పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ వీరఘట్టం మండలం జనసేన పార్టీ నాయకులు మత్స. పుండరీకం, వావిలపల్లి నాగభూషణం వెల్లడించారు. శనివారం విక్రమపురం గ్రామంలో విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం 500 రూపాయలు చెల్లిస్తే ఈ సదుపాయాలు వర్తిస్తాయని ఆయన వివరించారు. జనసేన పార్టీ కార్యకర్తలను వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సోమవా రం సాయంత్రం వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి చివరి గడువు అన్నా రు. క్రియాశీలక సభ్యత్వ నమోదు పూర్తి వివరాలకు 9441062293 ఈ నంబరుకు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పర్యటించిన జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్



**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా క్రియా శీలక సభ్య త్వము, మార్చ్ 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ గురించి జిల్లా అధ్యక్షులు టీసీ.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చిలకం మధుసూదన్ రెడ్డి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శిలు నాగేంద్ర, పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్య దర్శులు కిరణ్, లక్ష్మీనరసయ్య, సంయుక్త కార్యదర్శి రాజేష్, నియోజకవర్గ కంబదూర్ మండల అధ్యక్షులు చంద్రమౌళి, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, బ్రమ్మ సముద్రం మండల అధ్యక్షులు ఆంజనేయులు, కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు షేక్ మొహిద్దీన్, శెట్టురు మండల అధ్యక్షులు లేపాక్షి ఈరన్న, మండల కమిటీల సభ్యులు, జనసైనికులు, వీరమహిళలు షేక్ తార, త్రివేణి, మమత, తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొనడం జరిగింది.

## క్రియాశీలక సభ్యులే జనసేన పార్టీకి వెన్నుముక

**- రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించేది అభిమానులే**

**- సమయం ఆసన్నమైంది వైసీపీని గద్దెదించాలి**

**- గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న**

**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** పెనుమూరు మండలంలో జరిగిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ జనసేన పార్టీకి క్రియాశీలక సభ్యులే వెన్నుముక అని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం మార్పులు సంభవించబోతోందని కాబట్టి రాష్ట్రంలో క్రియాశీలక సభ్యులు ముఖ్య భూమిక పోషించిబోతున్నారని తెలియజేశారు. సమయం ఆసన్నమైంది, వైసీపీని గద్దె దించాలని ఉద్భోద చేశారు. మండలాల్లో ఉన్న జనసైనికులు అందరూ క్రియాశీలక సభ్యులు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగస్తులు కావాలని తెలిపారు. రానున్నది జనసేన ప్రభుత్వమే అని తెలియజేశారు. ఇప్పటివరకు మండలంలో 250 మంది సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గిరిదర్నాయుడు, ప్రధాన కార్యదర్శి మంజునాథ్, వైస్ ప్రెసిడెంట్ జావిద్, యూత్ ప్రెసిడెంట్ గురుప్రసాద్, శేఖర్, ధాము, సునీల్, నవీన్ జనసైనికులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl